31వ వసంతంలోకి
# చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
గురువారం 04 డిసెంబర్ 2025 | పేజీలు : 8

### రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైన
## అల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థులు



**చురకలు విలేఖరి,కరీంనగర్, డిసెంబర్, 03 :** విద్యార్థులకు వైజ్ఞానిక శాస్త్రం పట్ల అవగాహన కలిగించాలని మరియు వాటిలోని విషయాల పట్ల సంపూర్ణంగా సమాచారం ఇవ్వాలని తద్వారా విద్యార్థులు నూతన ఆవిష్కరణలు చేయడానికి ఆసక్తిని ప్రదర్శిస్తారని మరియు విషయాలలో పట్టు సాధించడం ద్వారా విజయాలను సైతం సులభంగా నమోదు చేయగలుగుతారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో అల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌కు చెందినటువంటి విద్యార్థులు ఇటీవల జరిగినటువంటి జిల్లా స్థాయి వైజ్ఞానిక 2లో

### బస్సు ప్రారంభించిన సి.యం.



**చురకలు విలేఖరి,హుస్నాబాద్, డిసెంబర్, 03 :** హుస్నాబాద్ నుండి హైదరాబాద్ కి ఎక్స్ ప్రెస్ బస్సు కు జెండా ఊపి ప్లాస్టిక్ మేనేజ్మెంట్ వెహికిల్‌ను బుధవారం ప్రారంభించిన ముఖ్యమంత్రి ఏ, రేవంత్ రెడ్డిఅనంతరం 70 మంది ఇంజినీరింగ్ విద్యార్థులకు సైకిల్ లు పంపిణీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,, లిజగిత్యాల తాజా మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ సహచర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

### అడవిని మేల్కొలిపే
# అమరుల జ్ఞాపకాలు





(కాలగిరి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్)

చిమ్మచీకటితో నిండిన దట్టమైన దండకారణ్యం నిశ్శబ్దాన్ని చెదరగొట్టే చలిగాలి గాలిలో తేలుతున్న ఒక తెలియని ఉద్వేగం. ఆ చీకట్లో అడుగుపెడితే, బూట్ల చప్పుళ్లు భూమిని కదిలిస్తున్నాయి. అడుగుల తరళ ధ్వనికి నలిగిన ఆకులు శబ్దం చేస్తూ అడవిని అప్రమత్తం చేస్తున్నాయి. మూగజీవాలు ఒక్కసారిగా తడబడి దూరంగా పరుగు తీస్తాయి. గూళ్లలో వెచ్చగా కూర్చోవాల్సిన పక్షులు ఏదో విపత్తు ఎదురు చూస్తున్నట్లు ఎగసిపోతాయి.ఒక క్షణం.. కాల్పుల గర్జన ఆ నిశ్శబ్దాన్ని చీల్చి పారేసింది. అడవంతా మారుమోగింది. పచ్చని ఆకుపై రక్తంచిందిన ఆ దృశ్యాన్ని ప్రకృతే తట్టుకోలేక గజగజలాడింది. చలిని కూడా ఓడించేలా అంధకార దాష్టీకం అక్కడ తన ముద్ర వేసింది. ఆ ఘట్టానికి సజీవ సాక్ష్యాలుగా చెట్లు, జంతువులు, గాలి ఇప్పటికి కూడా నిశ్శబ్దం పాటిస్తూనే ఉన్నాయి.

అవి కేవలం మరణ ఘడియలు కావు అవి ఒక సిద్ధాంతం కోసం చేపట్టిన యుద్ధ యాత్రలో పడ్డ ప్రాణాలు. భూమి కోసం

భుక్తి కోసం పీడిత, తాడిత ప్రజల విముక్తి కోసం ఆయుధం ఎత్తిన నరనరాలు. అలా రగల్ జెండాలను భుజాన వేసుకుని పోరుబాటలో నడిచిన వారు మావోయిస్టుల కేంద్ర కమిటీ సభ్యులు నల్లా ఆదిరెడ్డి, ఎర్రం రెడ్డి సంతోష్ రెడ్డి, శీలం నరేష్, అందరూ అమరులై ఇరవై ఐదు ఏళ్లు గడిచిపోయాయి. వారి జ్ఞాపకాలను సజీవంగా ఉంచుకునే క్రమంలో, వారి సిద్ధాంతాల్ని -2లో

### నియామావళి ఉల్లంఘనాలపై
## కఠినంగా వ్యవహరించాలి

- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్
- స్వేచ్ఛాయుతంగా ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ఎన్నికలు నిర్వహణ
- ఎన్నికల వేళ సోషల్ మీడియా పై మరింత నిఘా



**చురకలు విలేఖరి,జగిత్యాల, డిసెంబర్, 03 :** సర్పంచ్ ఎన్నికల నేపద్యంలో పోలీస్ అధికారులు, సిబ్బంది నిర్వహించవలసిన విధులు విధానాల పై జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో ఎస్పి సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో గ్రామపంచాయితి ఎన్నికలు మూడు విడుతాలలో జరిగే ఎన్నికలు పూర్తి స్థాయి పటిష్ట భద్రత ఏర్పాట్లతో ప్రశాంత వాతవరణంలో నిర్వహిద్దామని,ఎన్నికల నిర్వహణలో ఇప్పటికే అనుభవం ఉన్న అధికారులు,సిబ్బంది నూతనంగా డిప్లాయ్ అయిన సిబ్బందికి మార్గదర్శనం చేస్తూ సమన్వయంతో పని చేయాలని సూచించారు.ఎన్నికల 2లో

## నామినేషన్ల స్వీకరణ పకడ్బందీగా నిర్వహించాలి

- జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



**చురకలు విలేకరి, గొల్లపల్లి, డిసెంబర్ 3 :** గ్రామ పంచాయితీ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల స్వీకరణ పకడ్బందీగా నిర్వహించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు. గ్రామ పంచాయతీ మూడవ విడత ఎన్నికలకు సంబంధించి 6 మండలాల్లోని గ్రామ పంచాయతీల్లోని సర్పంచ్ 119 స్థానాలకు,1088 వార్డు స్థానాలకు డిసెంబర్ 3 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కాగా బుధవారం గొల్లపెల్లి మండల కేంద్రం,చిల్వకోడూర్, తిరుమలాపూర్ గ్రామాల్లో మరియు పెగడపెల్లి మండలం నంచర్ల గ్రామంలో పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ల స్వీకరణ తీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని,నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా చేపట్టాలన్నారు.నామినేషన్ కేంద్రాలలో అవసరమైన మేర సదుపాయాలు ఉన్నాయా అని పరిశీలిం చారు. మూడవ విడత నామినేషన్లు డిసెంబర్ 3 నుంచి డిసెంబర్ 5 వరకు మూడు రోజులపాటు స్వీకరిస్తారని తెలిపారు. చివరి రోజున ఎక్కువ మంది నామినేషన్లు దాఖలు చేసే అవకాశం ఉన్నందున, అందుకు తగు విధంగా ఏర్పాట్లు మరియు అధికారులందరు సమన్వయం చేసుకోవాలని సూచించారు.చివరి 2లో

## ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

**చురకలు విలేఖరి,పెగడపల్లి, డిసెంబర్ 03 :** జగిత్యాల జిల్లాలోని పెగడపల్లి మండలంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని మండల విద్యాధికారిణి యం.సులోచన ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని పాఠశాలలో చదువుతున్న దివ్యాంగ విద్యార్థిని విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు.ఈ ఆటల పోటీలలో పాల్గొన్న దివ్యాంగ విద్యార్థులందరికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారిణి యం. సులోచన,పెగడపల్లి,బతికపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లలిత,రమేష్, సహిత,విద్య బోధకులు మల్లేశం, శ్రీలీల, ఎంఆర్సి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులను గౌరవంతో చూడాలి

**-దివ్యాంగ సమాచారం వ్యవస్థాపక అధ్యక్షులు రాఘవుల శ్రీనివాసు**

**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, డిసెంబర్ 3 :** సమాజంలో దివ్యాంగుల ను దయతో కాకుండా గౌరవంతో అందరితో సమానంగా చూడాలని దివ్యాంగ సమాచారం వ్యవస్థాపక అధ్యక్షులు రాఘవుల శ్రీనివాసు అన్నారు. హుజురాబాద్ లోని మున్సిపాలిటీ పార్కునందు బుధవారం దివ్యాంగుల మండల కమిటి సభ్యులు"అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ" వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన అయన మాట్లాడుతూ దివ్యాంగులు ఇతరుల కంటే తక్కువ కాదని, ప్రతిభ, పట్టుదల, ధైర్యం ఇతరులకు ప్రేరణ కావాలన్నారు. దివ్యాంగత్వం శరీరంలో ఉంటుందని, బలహీనత ఆలోచనలో ఉంటుందని,ఆలోచనలు బలంగా ఉంటే ఏ అడ్డంకినైనా దాటగలమన్నారు. దివ్యాంగుల మండల కమిటీ అధ్యక్షులు కే.రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి,స్వీట్లు పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో మంతెన తిరుపతి,గోపిడి రాజిరెడ్డి, వెంకన్న,సంపత్, అనూష,స్వప్న,రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ల స్వీకరణ పకడ్బందీగా నిర్వహించాలి

**మొదటి పేజీ తరువాయి...** సమయంలో ఏదైనా పొరపాటు జరిగితే నామినేషన్లు తిరస్కరణకు గురవుతాయని, అందుకని అభ్యర్థులు ముందుగా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి నామినేషన్ కేంద్రాల వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, అభ్యర్థులకు ఏమైనా సందేహాలుంటే హెల్ప్ డెస్క్ ను సంప్రదించాలని సూచించారు. ఉదయం. 10.30 నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని తెలిపారు.

## 'అడవిని మేల్కొలిపే అమరుల జ్ఞాపకాలు'

**మొదటి పేజీ తరువాయి...** స్మరించుకునే క్రమంలో, వారి త్యాగానికి శిరసు వంపుతూ నక్సల్స్ ప్రాబల్యం గల ప్రాంతాల్లో ప్రతి సంవత్సరం డిసెంబర్ 2 నుండి 8 వరకు పీఎల్జీఏ వారోత్సవాలు నిర్వహిస్తారు. అయిత ప్రశ్నలు కూడా తలెత్తుతాయి. ఈ పోరాటం ఎవరి కోసం? ఎవరికి లాభం?ఎవరు నష్టపడ్డారు? అమరులైపోయిన వారు విడిచి వెళ్ళిన మార్గం ఇప్పటికీ సమాజాన్ని కొత్త సందిగ్ధాల్లోకి నెట్టేస్తోంది.అయినా చరిత్రకు తప్ప దారి ఉండదు.పీఎల్జీఏ వారోత్సవాలు ఈ వారం జరగనుండగా, మళ్లీ ఒకసారి అడవి గుండె చప్పుడు మన చెవుల్లో పడుతుంది. పోరాటం ఎప్పుడు ముగుస్తుంది? ముగియాలంటే ప్రజలకు న్యాయం, భూమికి హక్కు, ఆత్మగౌరవానికి స్థలం దక్కాలా? ఈ వారోత్సవాలు అందుకు గుర్తు. అది ఒక చరిత్ర. అది ఒక గాయం. అది ఒక పాఠం. అది ఒక హెచ్చరిక కూడా. ఈ వారోత్సవాలు కేవలం స్మరణ దినాలు కాదు పోరాట చరిత్రను, ఆలోచనా ధోరణిని, తమ అమర వీరుల వారసత్వాన్ని మరోసారి గుర్తుచేసుకునే రాజకీయ ఆయుధాత్మక ప్రకటన.

## నియామావళి ఉల్లంఘనాలపై కఠినంగా వ్యవహరించాలి

**మొదటి పేజీ తరువాయి...**
నియమావళికి విరుద్ధంగా వ్యవహరించే వారిపట్ల కటినంగా వ్యవహరిస్తూ ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేస్తూ అక్రమ మద్యం,నగదు, ఉచితల పంపిణీపై నిఘా ఉంచుతూ ,ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సర్ప్రైజ్ వెహికల్ చెకింగ్ నిర్వహించాలని సూచించారు.ప్రతి ఒక్క అధికారికి తమ తమ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పోలింగ్ లొకేషన్లు, పోలింగ్ కేంద్రాలు, రూట్ మొబైల్ గురించి పూర్తి అవగాహన ఉండాలన్నారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ చేస్తూ ఎన్నికల నియమావళి విరుద్ధంగా ఓటర్లను ప్రలోభపరిచేలా ఎవరైనా ప్రవర్తిస్తే



వారిపట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు.క్రిటికల్ పోలింగ్ స్టేషన్ల వద్ద తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్త చర్యల గురించి,పటిష్టమైన బందోబస్తు, పై తగు సూచనలు సలహాలు చేశారు. ఎన్నికల సందర్భంగా గతంలో ఎన్నికల సమయంలో నేరాలకు పాల్పడిన నెరస్థులతో పాటు,ఎన్నికల సమయంలో నేరాలకు పాల్పడేవారు,రౌడి షీటర్స్ పై,శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై నిఘా ఉంచి,అవసరం అయితే బైండోవర్ చేయాలని ఆదేశించారు.ఎన్నికల అనంతరం నిర్వహించే విజయోత్సవ ర్యాలీలపై కూడా ప్రత్యేక నిఘా ఉంచి,ప్రజా శాంతి భద్రతలకు భంగం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

**సోషల్ మీడియాపై నిఘా మరింత నిఘా :**

గ్రామపంచాయితి ఎన్నికల సందర్బంగా జిల్లలో సోషల్ మీడియా పై నిఘా ఉంచాలని విద్వేషాలు రేచ్చగోట్టేల , ప్రజలను తప్పుదోవ పట్టించేలా వచ్చే ప్రకటనలు పోస్ట్ చేసిన,షేర్ చేసిన వారితో పాటుగా గ్రూప్ అడ్మిన్ లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలనీ ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి ఐపిఎస్,డిఎస్పీలు వెంకటరమణ , రఘుచందర్,రాములు,ఎస్,బి,డిసి ఆర్బి ,ఐ,టి,కోర్,ఇన్స్పెక్టర్లు,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ,సి.ఐలు,ఎస్.ఐలు పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైన

## అల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థులు

**మొదటి పేజీ తరువాయి...**

ప్రదర్శనలు జిల్లా స్థాయి ప్రథమ స్థానం మరియు రాష్ట్రస్థాయికి ఎంపికైన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైజ్ఞానికశాస్త్రం చదవడం ద్వారా విద్యార్థులకు చాలా అవగాహన వస్తుందని మరియు పలు విషయాలలో పట్టు సాధిస్తారని ప్రత్యేకంగా విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతుందని వారు తెలిపారు.విద్యార్థులకు నిపుణులైన ఉపాధ్యాయులచే శిక్షణ ఇప్పిస్తున్నామని మరియు వైజ్ఞానిక శాస్త్రంలోని విషయాల పట్ల పరిశోధనాత్మకంగా ప్రత్యక్షంగా బోధించడం ద్వారా వారిలో దాగిన ప్రతిభను వెలికితీస్తున్నామని వారు చెప్పారు.విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికితీయడానికై ప్రాథమికంగా పరీక్ష నిర్వహిస్తూ చక్కటి ప్రతిభ చాటిన వారికి వివిధ దశలో నిర్వహిస్తున్నటువంటి పోటీ పరీక్షలకు ఎంపిక చేయడం జరుగుతుందని వారు చెప్పారు.ఈ క్రమంలో ఈ పాఠశాలలో ఏర్పాటు నిర్వహించినటువంటి జిల్లా స్థాయి ప్రదర్శనలో పాఠశాలలకు చెందినటువంటి విద్యార్థులు ఎంపికైన అని చెప్పారు.అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల కొత్తపల్లి పి.నిశాంత్, 9వ తరగతి-చెక్కపొడితో ముద్రణ ఆంఢ్రియా మదన్ జోస్ -7వ తరగతి - ఇసుక విద్యుత్ బి.స్నితిక్, 7వ తరగతి - స్వర్ణ నిష్పత్తి అల్ఫోర్స్ బాలుర రెసిడెన్షియల్ పాఠశాల - వెదిరఎస్.నితీష్ కుమార్ - 10వ తరగతి-హరిత శక్తి అల్ఫోర్స్ గర్ల్స్ ఇ-టెక్నో పాఠశాల-వావిలాలపల్లి అవిజ్ఞ - 7వ తరగతి-ఆటోమేటిక్ విత్తనాలు నాటే యంత్రం రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి రాంమొండయ్య,జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి,డిసిఇబి కార్యదర్శి శ్రీ భగవంత రావు అభినందించారు & జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు.విజేతలందరికీ పుష్పగుచ్చాలను అందజేసి శుభా కాంక్షలు తెలియజేశారు.విద్యార్థుల్లో నూతన ఉత్సాహం నింపి అత్యుత్తమ నమూనాలతో ప్రదర్శనకై కృషి చేస్తున్న ఉపాధ్యాయులను అభినందిస్తూ జాతీయ స్థాయి లోనూ అత్యుత్తమ ప్రతిభ చాటే విధంగా ప్రోత్సాహం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## బస్సు ప్రారంభించిన సీఎం

**చురకలు విలేఖరి హుస్నాబాద్, డిసెంబర్, 03:** హుస్నాబాద్ నుండి హైదరాబాద్ కి ఎక్స్ ప్రెస్ బస్సు కు జెండా ఊపి ప్లాస్టిక్ మేనేజ్మెంట్ వెహికిల్ ను బుధవారం ప్రారంభించిన ముఖ్య మంత్రి ఏ, రేవంత్ రెడ్డి అనంతరం 70 మంది ఇంజినీరింగ్ విద్యార్థులకు సైకిల్ లు పంపిణీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్



రెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, జగిత్యాల తాజా మాజీ మున్సిపల్ ఛైర్పెర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ సహచర మంత్రు లు, ఎమ్మెల్యే లు, ఎమ్మె ల్సీలు, అధికారులు ఉన్నారు.

## నామినేషన్ల స్వీకరణ పకడ్బందీగా నిర్వహించాలి

**మొదటి పేజీ తరవాయి...**
సమయంలో ఏదైనా పొరపాటు జరిగితే నామినేషన్లు తిరస్కరణకు గురవుతాయని, అందుకని అభ్యర్థులు ముందుగా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి నామినేషన్ కేంద్రాల వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామన్నారు.

## హుస్నాబాద్ నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

**చురకలు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 3:** హుస్నాబాద్ నియోజకవర్గ సర్వతో ముఖాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని కాంగ్రెస్ ప్రభుత్వం గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేసి రైతాంగానికి సాగునీరు హుస్నాబాద్ ప్రజలకు తాగునీరు అందించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్ దుద్దిల్ల శ్రీధర్ బాబు తుమ్మల నాగేశ్వరరావు వివేక్ వెంకటస్వామి లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ...త్వరలోనే మరో 40 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు ప్రకటించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండున్నర సంవత్సరాల్లో మొత్తం లక్ష ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పారు. 'ప్రజా పాలన




ప్రజా విజయోత్సవాలు' లో భాగంగా హుస్నాబాద్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి గారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, ప్రజాప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. హుస్నాబాద్ను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. గత పదేళ్ల కాలంలో నిర్లక్ష్యానికి గురైన గౌరెల్లి రిజర్వాయర్ పనులను పూర్తి చేసే బాధ్యత తీసుకుంటామన్నారు. గడీలు, పెత్తందార్లకు వ్యతిరేకంగా సర్దార్ పాపన్న గౌడ్ గారి నాయకత్వంలో బహుజనుల రాజ్య స్థాపనకు ఇక్కడి నుంచి శ్రీకారం చుట్టారని ఆ ప్రాంత ప్రాధాన్యతను గుర్తుచేశారు. తెలంగాణ మలిదశ ఉద్యమానికి కరీంనగర్ జిల్లా అండగా నిలిచిన తీరు, శ్రీమతి సోనియా గాంధీ గారు ఇచ్చిన మాట, తెలంగాణ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కాలని డిసెంబర్ 3 న తెలంగాణ కోసం శ్రీకాంతా చారి బలిదానం చేసుకున్న ఘటనను ముఖ్యమంత్రి గారు ప్రస్తావిస్తూ, శ్రీకాంతా చారి ఆశయ సాధనలో భాగంగా ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోపు 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని చెప్పారు. ప్రజల ఆకాంక్ష మేరకు ఏర్పడిన ప్రజాప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న తరుణంలో భవిష్యత్తులో తెలంగాణను ఏ విధంగా అభివృద్ధి చేయాలన్న ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు. రైతులకు రుణమాఫీ, రైతు భరోసా వంటి వ్యవసాయ రంగంలో 1.04 లక్షల కోట్ల రూపాయలను వెచ్చించినట్టు తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళా సంఘాలకు సోలార్ విద్యుత్, రేషన్ కార్డుల జారీ, సన్నబియ్యం పంపిణీ, 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు, అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే 60 వేల ఉద్యోగాల భర్తీ.. ఇలా చెప్పుకుంటూ వెళితే అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు , పొన్నం ప్రభాకర్ , గడ్డం వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్లో 262.78 కోట్ల రూపాయలతో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు.


# దివ్యాంగ విద్యార్థులను ఆదరించండి

**-జిల్లా విద్యాధికారి రాము**



**చురకలు విలేఖరి,జగిత్యాల, డిసెంబర్, 03 :** దివ్యాంగ విద్యార్థులను ఆదరించాలని వారిని దేవుడిచ్చిన ప్రసాదంగా భావించాలని భారంగా భావించకూడదని జిల్లా విద్యాధికారి రాము అన్నారు స్థానిక భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడుతూ దివ్యాంగుల ను ప్రోత్సహించి శారీరక మానసిక ఎదుగుదలకు తోడ్పడాలని వారన్నారు పిఆర్‌టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్ రావు మాట్లాడుతూ దివ్యాంగులు సామాజికం గా ఆర్థికంగా రాజకీయంగా సాంస్కృతి విభాగాల్లో ఎదగాలని దివ్యాంగుల దినోత్సవం ముఖ్య ఉద్దేశం అని దివ్యాంగులను గౌరవించి వారి అవసరాలను తీర్చి సమాన హక్కులు కల్పించి సమాజాభివృద్ధిలో భాగస్వాములు చేయాలని వారు అన్నారు ఈ సందర్భంగా దివ్యాంగ విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీల లోగెలుపొందిన విద్యార్థులకు జిల్లా విద్యాధికారి బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఐ ఆర్ ఈ పి లు రాజేందర్ రాజబాబు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి టిఎన్జీఓ సంఘం కృషి



**చురకలు విలేఖరి,జగిత్యాల, డిసెంబర్, 03 :** టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ మరియు ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుసేని గారి ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా టీఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి మరియు జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈనాటి సభ్యత్వ నమోదు కార్యక్రమం లో జగిత్యాల జిల్లా నీటి పారుదల శాఖ ఉద్యోగులు పాల్గొని టీఎన్జీవో జగిత్యాల జిల్లా సంఘం యొక్క సభ్యత్వం తీసుకోవడం జరిగినది. ఈ సందర్భంగా టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ టీఎన్జీవోల సంఘం ఎప్పుడు ఉద్యోగుల శ్రేయస్సు కోసం పనిచేస్తున్నదని పెండింగ్ డీఏలు, ఉద్యోగుల హెల్త్ స్కీం, నూతన పిఆర్సి, సిపిఎస్ రద్దు వంటి అంశాలపై రాష్ట్ర నాయకత్వం ప్రభుత్వం తో చర్చించి పరిష్కరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీఓ జిల్లా నాయకులు రాములు, మధుకర్, సునీత్ కుమార్, మల్లయ్య, జనార్దన్, రాజశేఖర్, నరేష్, అజీమ్, గణేష్, వాసీమ్ అహ్మద్, రహీం, వెంకటేష్, సత్తయ్య, గంగాధర్, విజయ్ కుమార్, సునీత, సమీరా పర్వీన్, సంధ్య, సుజాత, కవిత, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఎన్నికల నామినేషన్లకు బందోబస్తు



**చురకలు విలేకరి, ధర్మపురి, డిసెంబర్ 3 :** పంచాయతీ ఎన్నికలు 2025లో భాగంగా ధర్మపురి మండలం లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలలో పోలీసు నిఘాతో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ధర్మపురి సిఐ రాంనర్సింహారెడ్డి తెలిపారు. ఎన్నికల్లో భాగంగా బుధవారం నేరెళ్ల గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని ధర్మపురి సిఐ రామ నర్సింహారెడ్డి , ధర్మపురి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ మహేష్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా సిఐ రాంనర్సింహా రెడ్డి మాట్లాడుతూ ఎన్ని కలలో,నామినేషన్లలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా చూడాలని, సోషల్ మీడియా గ్రూపులలో ఎవరికి ఇబ్బంది కలిగేలా, ప్రజల మనోభావాలు దెబ్బతినేలా, శాంతి భద్రతలకు ఆటంకం కలిగిం చేలా,ఎలాంటి పోస్టులు పెట్టరాదని ఒకవేళ ఎవరైనా నిబంధనలు అతిక్రమించినచో చట్టరీత్యా తగిన చర్యలు తీసుకోబడతాయని ఆదేశిం చారు.ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నం దున ఎలాంటి ఉల్లంఘనలకు పాల్పడిన చట్టరీత్యా కేసులు నమోదు చేయబడ తాయని,పోలీసులతో పాటు ప్రజలు కూడా ఎన్నికలను ప్రశాంతంగా జరిగే లాగా బాధ్యత వహించాలని తెలిపారు.

# సైబర్ భద్రత పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 3 :** జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, సైబర్ క్రైమ్ డీఎస్పీ వెంకటరమణ ఆధ్వర్యంలో పాఠశాల, కళాశాల, విద్యార్థులకు సైబర్ జాగృత దివాస్ లో భాగంగా ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ అనే ప్రత్యేక కార్యక్రమాన్ని బుధవారం మౌంట్ కార్మెల్ స్కూల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ భద్రతతో పాటు సైబర్ నేరాలపై అవగాహన, నివారణ గురించి విద్యార్థులకు వివరించారు. సైబర్ నేరాల నుంచి రక్షించుకోవాలంటే అవగాహన తప్పని సరి అని, డిజిటల్ జాగ్రత్తలు పెరగాలని సూచించారు. ప్రస్తుతం వ్యాపార పెట్టుబడులు, ఆన్లైన్ స్టాక్ ట్రేడింగ్, ఒ ఇస్మాప్లు పేరుతో జరుగుతున్న మోసాలు అత్యధికంగా నమోదు అవుతున్నాయని, సైబర్ ఫిర్యాదులో, ఆర్థిక నష్టాల పరంగా ఎక్కువ కేసులు నమోదు అవుతున్నాయన్నారు. అంతే కాకుండా ప్రస్తుత కాలంలో వాట్అప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియాను పిల్లలు ఎక్కువ వాడుతున్నారని, వాడేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నేర్చుకున్న విషయాలను ప్రతి ఒక్కరు సమాజానికి అవగాహన కల్పించాల్సి ఉంటుందన్నారు. ఉపాధ్యాయులు కూడా సైబర్ నేరాల నియంత్రణలో తమవంతు పాత్ర పోషించాలని, ఆన్లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో అందరికీ అవగాహన తప్పనిసరి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఎస్ఐలు కృష్ణ, దినేష్, సైబర్ క్రైమ్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చిన్నాపూర్ సర్పంచ్‌గా గట్టు శారద నామినేషన్



**చురకలు విలేఖరి,బుగ్గారం / జగిత్యాల, డిసెంబర్, 03 :** జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం చిన్నాపూర్ సర్పంచ్ గా గట్టు శారధ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు.సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా జగిత్యాల జిల్లాలో 3వ విడత నామినేషన్ల ప్రారంభం కాగా మొదటి రోజు చిన్నాపూర్ సర్పంచ్ అభ్యర్థిగా బిసి మహిళా, కాంగ్రెస్ నాయకులు గట్టు గంగారాం భార్య గట్టు శారద పెద్ద ఎత్తున మహిళలు, ప్రజలు, యువకులు వెంట రాగ నామినేషన్ వేశారు.వెల్గొండ లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రంలోశారద తో పాటు చందయ్యాపల్లె సర్పంచ్ అభ్యర్థిగా గాదె మహేష్, వార్డు సభ్యులు తదితరులు నామినేషన్లు వేశారు. కార్యక్రమంలో బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్, జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, చిన్నాపూర్ మాజీ సర్పంచ్ కర్ర విక్రమ్ రెడ్డి, బుర్ర రమేష్ గౌడ్,జలంధర్ ప్రభాకర్,దమ్మ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం డిసెంబర్ (03) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు.ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు నాగరాజ్,స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ స్వాతి దివ్యాంగ విద్యార్థులను ఆదరించాలని,వివిధ పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో వెంకటరత్నం, శ్రీధర్ ,కవిత ,రమ్య,యాస్మిన్,అంజయ్య,గంగాధర్,గణేష్ ,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కోటిలింగాల గోదావరి తీరాన్ని సందర్శించిన పుష్కరాల కమిటీ



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, డిసెంబర్ 3 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల గోదావరి తీరం, కోటేశ్వరస్వామి ఆలయ పరిసరాలను రాబోయే గోదావరి పుష్కరాల అభివృద్ధి ఏర్పాట్ల కోసం ప్రభుత్వం నియమించిన అధికారుల కమిటీ బృందం బుధవారం పరిశీలించింది. ఆలయాన్ని సందర్శించి,పుష్కర ఘాట్లనుపరిశీలించారు.ఈకార్య క్రమంలో ఆలయ చైర్మన్ పూదరి రమేష్,కార్యనిర్వాహణాధికారి కాంతారెడ్డి, కమిటీ సభ్యులు అర్చకులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజెన్స్ ఆధ్వర్యంలో దివ్యాంగుల దినోత్సవం



**చురకలు విలేకరి, జగిత్యాల, డిసెంబర్ 3 :** వైకల్యం దేనికైనా అడ్డు రాదని నిరూపించే ఆదర్శనీయులు దివ్యంగులని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ అన్నారు. బుధవారం సీనియర్ సిటిజెన్స్ జిల్లా కార్యాలయంలో అంతర్జాతీయ దివ్యంగుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న 12 మంది వృద్ధ దివ్యంగులను హరిఅశోక్ కుమార్ సన్మానించారు.అనంతరం అయన మాట్లాడుతూ ర్యాంపులు వారు నడువడానికి కాదు వారికి గౌరవం కోసం నిర్మించాలన్నారు.వారు సమాజానికి ఒక ఆస్తి అంటూ వారిలో ప్రతిభ ను కనుగొనడానికి మనకు మంచి సంకల్పం కావాలన్నారు. దివ్యంగుల ఆనందం మన ఆనందంగా భావించే రోజు వచ్చి నప్పుడే అదే నిజమైన దివ్యంగుల దినోత్సవమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వ నాథం, కోశాధికారి వెల్ముల ప్రక్షాస్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. హన్మంత్ రెడ్డి, వివిధ సంఘాల ప్రతి నిధులు పూసాల అశోక్ రావు,ఎం. డి. యాకుబ్, కట్ట గంగాధర్, పబ్బా శివానందం, బి. రాజేశ్వర్,ఓజ్జల బుచ్చి రెడ్డి, బొబ్బటి కరుణ, రాధ, గంగం జలజ,తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్లను దొంగలిస్తున్న నిందితుని అరెస్టు

### -వివరాలు వెల్లడించిన జగిత్యాల డీఎస్పీ రఘుచందర్

**చురకలు ప్రతినిధి,జగిత్యాల, డిసెంబర్ 3 :** జగిత్యాల పట్టణంలో గ్యాస్ సిలిండర్లను దొంగలిస్తున్న సమీర్ అనే నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు జగిత్యాల డీఎస్పీ రఘుచందర్ తెలిపారు. బుధవారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం గత కొంతకాలంగా పట్టణంలో గ్యాస్ సిలిండర్లను దొంగలిస్తూ పోలీసులకు చిక్కకుండా తిరుగుతున్న సమీరు బుధవారం అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి 38 గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నిందితునిపై గతంలో 7 కేసులు నమోదయ్యాయని, మరిన్ని కేసులు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టౌన్ ఇన్స్పెక్టర్ పి.కరుణాకర్,ఎస్సైలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# వెల్గటూర్ మండలంలో మొదటిరోజు 15 సర్పంచులు,31 వార్డులకు నామినేషన్లు



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, డిసెంబర్ 3 :** వెల్గటూర్ మండలం లో సర్పంచ్ 15,వార్డ్ సభ్యులు 31 మంది మూడవవిడత మొదటిరోజు నామినేషన్లు వేశారు. బీరుసాని 3,జగదేవుపేట1,కోటిలింగాల1,శాఖపూర్,2,మొక్కటరావు పేట 2,కప్పరావుపేట 2,రాంనూర్, 1,పైడిపల్లి 2,సంకెనపల్లి 1,సర్పంచులు, వార్డు సభ్యులు వెంకటాపూర్ 1,బీరుసాని 1,వెల్గటూర్ 2,జగదేవుపేట5, రాజక్కపల్లె 2,కోటిలింగాల 3, శాఖపూర్ 2,మొక్కటరావుపేట 1,కప్పరావుపేట 3,కిషన్రావుపేట 1,రాంనూర్ 2,చెగ్యామ్ 1,తాళ్ళాకొత్తపేట 1,పైడిపల్లి 5,సంకెనపల్లి 1,వార్డ్ సభ్యులు నామినేషన్లు దాఖలు చేశారని ఎంపీడీఓ వెంకటప్రసాద్ తెలిపారు.

## మొదటి రోజే ఆశావహుల ఉత్సాహం



**చురుకలు విలేఖరి, పెగడపల్లి, డిసెంబర్ 03 :** మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ బుధవారం ప్రారంభమైంది. జగిత్యాల జిల్లాలోని పెగడపల్లి మండలంలోని 23 గ్రామ పంచాయతీలకు, 216 వార్డ్ మెంబర్లకు ఎన్నికలు నిర్వహించనుండగా, బుధవారం నుండి ప్రారంభమైన నామినేషన్ల పత్రాల దాఖలులో ఆశావహుల సందడి మొదలైంది. పెగడపల్లి మండల పరిధిలోని ఎనిమిది క్లస్టర్ నామినేషన్ కేంద్రాలలో 39 మంది అభ్యర్థులు సర్పంచి పదవి కొరకు నామినేషన్ దాఖలు చేసినట్లు, 72 మంది అభ్యర్థులు వార్డ్ మెంబర్ పదవుల కొరకు నామినేషన్ పత్రాలు దాఖలు చేసినట్లు పెగడపల్లి ఎంపీడీఓ ప్రేమ్ సాగర్ బుధవారం సాయంత్రం తెలిపారు.

# ఈటలా.. సవాల్‌కు సిద్ధమా?



### హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజురాబాద్)**

మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా హుజురాబాద్ నియోజక వర్గంలో పర్యటిస్తూ..కేంద్రమే గ్రామ పంచాయతీలకు నిధులిస్తోందని చెప్తున్నారని దీనిపై తన సవాల్ కు సిద్ధమా?అని హుజురాబాద్ పాడి కౌశిక్ రెడ్డి ప్రశ్నించారు.బుధవారం కౌశిక్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ..ఈటల రాజేందర్ అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. కేంద్రం నుండి పంచాయతీలకు నిధులు వస్తున్నా యంటూ...ఈటల అబద్ధపు ప్రచారం చేస్తున్నారని అన్నారు. 2019 నుండి 2025 వరకు తెలంగాణ రాష్ట్రం నుండి పన్నుల రూపంలో రూ.4,35,920 కోట్లు కేంద్రానికి చెల్లించితే.. కేంద్రం మాత్రం రాష్ట్రానికి ఇచ్చింది రూ.3,76,000 మాత్రమేనని, దీన్ని బట్టి ఎవరు ఎవరికీ డబ్బులు ఇస్తున్నారో స్పష్టమవుతోందన్నారు. రాష్ట్రం నుండి ఒక రూపాయి కడితే.. కేంద్రం 86 పైసలు మాత్రమే ఇస్తోందని,మన రాష్ట్రానికి సంబంధించిన 14 పైసలు ఇతర రాష్ట్రాలకు వెళ్తోందని అయన స్పష్టం చేసారు.ఈ విషయమై ఎక్కడన్నా చర్చకు సిద్ధమని,కమలాపూర్ బస్టాండులో కూచుని చర్చపెడదాం అని కౌశిక్‌రెడ్డి ఈటలకు సవాల్ చేసారు.

## బీజేపీ ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మ దగ్ధం



**చురకలు విలేకరి,కోరుట్ల,డిసెంబర్ 3 :** సీఎం రేవంత్ రెడ్డి కొత్తగూడెం బహిరంగ సభలో హిందు దేవి-దేవతలపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ, కోరుట్ల పట్టణ బీజేపీ నేతలు బుధవారం సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పట్టణ ప్రధాన కార్యదర్శులు ఎర్ర రాజేందర్, చెట్లపల్లి సాగర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందు భావాలను దెబ్బతీసేలా చేసిన వ్యాఖ్యలు సిగ్గుచేటు. హిందువులకు వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని,ఇకపై ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ఊరుకోమన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సూదవేని మహేష్, తిరుమల వాసు, పోతుగంటి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ మడవేని నరేష్, ఉపాధ్యక్షులు తోట రాజేశం, ముల్క ఆంజనేయులు, మైధాం సత్యనారాయణ, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అక్మల్, బీజేవైఎం నాయకులు సాడిగే మహేష్, కళల సాయి చందు, ప్రధాన కార్యదర్శి గోనెల రాజశేఖర్, తదెలా ప్రశాంత్, ఆకుల ఆనంద్, పంబల్ల అజయ్ ప్రేమ తదితర బీజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన మల్లన్నపేట

**చురకలు విలేకరి,గొల్లపల్లి, డిసెంబర్ 3 :** గొల్లపల్లి మండలం మల్లన్నపేట గ్రామంలో గల శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం భక్తులతో కిటికీలాడింది. జాతర లో భాగంగా బుధవారం సుమారు 17 వేల మంది భక్తులు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నట్లు ఆలయ వర్గాలు పేర్కొన్నాయి. వివిధ సేవా టికెట్ల ద్వారా రూ. 79,510 ఆదాయం సమకూరినట్లు తెలిపారు. డిప్యూటీ ట్రైనింగ్ కలెక్టర్ కన్నం హరిణి స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ జాతరలో ఫౌండర్ ట్రస్టీ కొండూరి శంతయ్య, ఈఓ ముద్దం విక్రమ్, పూజారి రాజేందర్, సి.ఐ లు. రాం నర్సింహా రెడ్డి, శ్రీనివాస్, ఎస్.ఐ లు కృష్ణ సాగర్ రెడ్డి, గీత, జగిత్యాల టౌన్ ఎస్ఐ కుమారస్వామి , పోలీస్ సిబ్బంది, పంచాయతీ రాజ్ శాఖ, వైద్య సిబ్బంది, అగ్ని మాపక సిబ్బంది, విద్యుత్ శాఖ, దేవాదాయ శాఖ సిబ్బంది పెడివెల్లి నర్సయ్య, కే. రాజేందర్, జీ. శివ కేశవ్, జీ. గంగాధర్, భక్తులు పాల్గొన్నారు.

## యావర్ రోడ్డులోని అక్రమ నిర్మాణాలపై విచారణ జరపాలి

### -ఆర్డీవో,మున్సిపల్ కమిషనర్‌లకు జిల్లా అదనపు కలెక్టర్ ఆదేశాలు

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 3 :** జగిత్యాల పట్టణంలోని యావర్ రోడ్డులోని ఆక్రమను నిర్మాణాలపై విచారణ జరిపి నివేదిక అందించాలని బుధవారం జగిత్యాల ఆర్డివో, మున్సిపల్ కమిషనర్లను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజగౌడ్ ఆదేశించారు.ఇటీవలే పట్టణంలోని యావర్రోడ్డులో అనుమతులకు భిన్నంగా ఉన్న నిర్మాణాలను తొలగించాలని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి జిల్లా కలెక్టర్‌ను కలిసి లేఖ అందించగా, స్పందించిన జిల్లా అధికార యంత్రాంగం యావర్ రోడ్డులో నిబంధనలకు, అనుమతులకు విరుద్ధంగా నిర్మించిన నిర్మాణాలపై, అక్రమ నిర్మాణాల తొలగింపుకు విచారణ జరిపి నివేదికను అందించాలని ఆదేశాలు జారీ చేశారు.

## స్కౌట్ విద్యార్థులకు అభినందన



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి,డిసెంబర్ 3 :** మెట్‌పల్లి పట్టణంలోని అక్షర హైస్కూల్ విద్యార్థులు రాజేష్, శశిద్, మణిచరణ్ లు ఉత్తరప్రదేశ్లోని లక్నోలో జరిగిన జాతీయ జంబోరి స్కౌట్ క్యాంపుకు హజరై ప్రతిభ కనబర్చారు. బుధవారం పాఠశాల విద్యార్థులు రాజేష్, శశిద్, మణిచరణ్ ను కరస్పాండెంట్ కొత్తూరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ గుండు ప్రవీణ్ లు అభినందించారు. జాతీయస్థాయి స్కౌట్ క్యాంపులో జిల్లా నుండి 16 మంది ఎంపిక కాగా అక్షర హైస్కూల్ నుండి ఇద్దరు ఎంపికయ్యారని తెలిపారు.

# పేద ప్రజలకు సేవలను అందించడమే ఎంఐఎం లక్ష్యం

**-34వ డివిజన్లో పేదల సౌకర్యార్థం రేషన్ బియ్యం రవాణాకు ఆటోల ఏర్పాటు**
**-జెండా ఊపి ప్రారంభించిన ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్**



**చురకలు ప్రతినిధి,కరీంనగర్, డిసెంబర్ 03 :** రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందించే రేషన్ బియ్యం వారి ఇంటి వద్దకు ఇబ్బంది కలగకుండా చేరవేయడం కోసం నగరంలోని 34 డివిజన్ బొమ్మకల్ సలఫీ నగర్ విజయనగర్ కాలనీ హుస్సేనీపుర ప్రాంత ప్రజల సౌలభ్యం కోసం 34వ డివిజన్ అధ్యక్షుడు మహమ్మద్ ఖాజా మజారుద్దీన్ ఆధ్వర్యంలో ఉచితంగా ఏర్పాటుచేసిన ఆటోలను ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ప్రారంభించారు. డివిజన్లో ఖాజా మజారుద్దీన్ సొంత ఖర్చులతో నిర్మాణం చేపట్టిన సైడ్ డ్రైనేజీ వాల్ పనులను సైతం గులాం అహ్మద్ హుస్సేన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఐఎం పార్టీ నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కుల మతాలకు తేడా లేకుండా సేవలందించడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. గతంలో నగరంలోని ముకరంపుర ప్రాంతంలో ఉచితంగా రేషన్ బియ్యం తమ గమ్యస్థానానికి చేరుకునే విధంగా ఆటోలను ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు.తన సొంత ఖర్చులను డివిజన్ ప్రజల సౌకర్యార్థం ఆటోలను ఏర్పాటు చేయడంతో పాటు సైడ్ డ్రైనేజీ వాళ్ళను ముంపునకు గురి కాకుండా నిర్మించడం అభినందనీయమని ఖాజా మజారుద్దీన్ అటువంటి ప్రజా నాయకుడు డివిజన్ ప్రజలకు సేవలందించడం డివిజన్ ప్రజల అదృష్టం అన్నారు.ఎంఐఎం పార్టీ నాయకులు నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారం చేయడంలో ఎల్లప్పుడూ ముందుంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆరిఫ్ అహ్మద్, డివిజన్ అధ్యక్షులు సాజిద్, తాజుద్దీన్, లారీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సాజిద్, సుధాకర్, నరేశ్, సుదర్శన్, శ్రీనివాస్, చరణ్, చిన్నా, రజాక్, యాఖూబ్, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.



# కమాన్‌పూర్ మండలంలో సర్పంచ్ బరిలో 45 మంది

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 3 :** కమాన్‌పూర్ మండలం లోని తొమ్మిది గ్రామపంచాయతీల్లో సర్పంచ్ పదవికి 45 మంది బరిలో ఉన్నారు. బుధవారం నామినేషన్ల ఉపసంహరణ అనంతరం 9 గ్రామ పంచాయతీల గాను 45 మంది బరిలో ఉన్నారు. అలాగే 92 వార్డులకు గాను 220 మంది వార్డు సభ్యులు బరిలో నిలిచారు. కమాన్ పూర్ సర్పంచ్ బరిలో మచ్చ గిరి రాము ,పొన్నం నవీన్, బోనాల వెంకటస్వామి, నల్లవెల్లి శంకర్, పోతుల కుమార్,రంగు సత్యనారాయణ గౌడ్,అనవేన లక్ష్మీ రాజ్యం ,గుల్లం జ్యోతి, ఇనగంటి మురళీ మనోహర్ రావు, పొన్నం సంపత్ గౌడ్ ,కుక్క చంద్రమౌళి, రాణవేణ లక్ష్మణ్ లు బరిలో ఉన్నారు. అలాగే గుండారం గ్రామపంచాయతీ పరిధిలో ఆకుల గట్టయ్య, గాదె ఓదెలు,



గుర్రాల చంద్రమౌళి , జంగిలిపోచాలు, పిడుగు శంకర్, షేక్ జావేద్, రాచకొండ రవి ,లు ఉన్నారు. అలాగే పీరా పల్లి లో ఎరుకల వినోద, కుమ్మరి సవిత ,తొగరి అశోక్, తోడేటి రాజీరు గౌడ్, దొంతుల వెంకటరమణ ,వేముల వెంకటేశం, బోనగాని సదయ్య గౌడ్ లు ఉన్నారు. సిద్ది పల్లెలో తాటికొండ లక్ష్మి, బంగారు కళ్యాణి లు ఉన్నారు. గొల్లపల్లెలో మేకల శంకర్, షీలారపు మల్లయ్య లు ఉన్నారు. జూలపల్లి లో జంగిలి లక్ష్మి పోల్దాసరి వనిత బర్ల మల్లీశ్వరి లో ఉన్నారు.రొంపి కుంటలో ఉప్పరి శ్రీనివాస్, గుమ్మడి శ్రీనివాస్ లు ఉన్నారు. నాగారంలో పొట్ల సతీష్, పంతకాని విశ్వతేజ ,చిప్పకుర్తి నరేష్, పొన్నగంటి కుమార్ లో ఉన్నారు. పెంచికలపేటలో పల్లె మాధవి ఇరుగు రాళ్ల సోనీ అనవేన శ్యామల గుడిసెల ఉమా అనవేన ప్రమీల ఇరుగు రాళ్ల లావణ్య ఇరుగురాళ్ల ఈశ్వరమ్మ లో బరిలో ఉన్నారు. ఈనెల 11న జరిగే సర్పంచ్ ఎన్నికల్లో ఎవరు గెలుపు సాధిస్తారో వేచి చూడాల్సిందే. అలాగే గ్రామ కార్యదర్శులు ఎంపీడీవో సాదినేని ప్రియాంక ఎంపీ ఓ సౌమ్య ఆధ్వర్యంలో ఎన్నికలకు గాను ఏర్పాటు చేశారు. గ్రామాల వారీగా పోలింగ్ బాక్స్ లను గ్రామ కార్యదర్శులు ఏర్పాట్లను చూశారు.




# ఘనంగా కాసోజీ వర్ధంతి



**చురకలు విలేఖరి,పెద్దపల్లి, డిసెంబర్, 03 :** తెలంగాణ మలిదశ ఉద్యమం తొలి అమరుడు కాసోజు శ్రీకాంతచారి 16 వర్ధంతి వేడుకలను పెద్దపెల్లి జిల్లా అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నిర్వహించి నివాళు లర్పించారు పెద్దపెల్లి జిల్లా విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు బి మోజు సురేందర్ ఆధ్వర్యంలో శ్రీకాంత్ చారి అమరత్వాన్ని గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సామాజిక బిసి ఉద్యమకారుడు తాడూరి శ్రీమన్నారాయణ మాట్లాడుతూ శ్రీకాంతాచారి ఆత్మహుతితో తెలంగాణ రాష్ట్రం లో ఉద్యమ ఉవ్వెత్తున లేచిందని పేర్కొన్నారు తెలంగాణ అమరులు పోలీసు కృష్ణయ్య యాదగిరి రెడ్డి యాదయ్య బలిదానాల వల్ల ఆవిర్భవించిన తెలంగాణలో అమరుల ఆశయాలు మాత్రం తెలంగాణ ప్రజలకు దక్కలేదని శ్రీమన్నారాయణ పేర్కొన్నారు స్వరాష్ట్ర సాధన పూర్తయి 14 సంవత్సరాలు కావస్తున్న సామాజిక న్యాయం లభించలేదని సంపదలో వాటా ఉద్యోగ ఉపాధి రాజకీయ రంగాలలో అట్టడుగు బడుగు బలహీన వర్గాల ప్రజలకు తెలంగాణ ఫలాలు అందలేదని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకాంత్ చారి జయంతి వర్ధంతి వేడుకలను ప్రభుత్వ వేడుకలు నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం జిల్లా అధ్యక్షులు భీమోజి సురేందర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బుద్ధగడ్డ సంపత్ బొడ్డుపల్లి శ్రీనివాసులతోపాటు బీసీ జాతీయ కోఆర్డినేటర్ ఆకుల వివేక్ పటేల్ విశ్వకర్మ సంఘ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి రామగిరి రాజమౌళి పెద్దపల్లి మండల అధ్యక్షులు నరసింహ చారి పి రవి ఏం రమేష్ బి శంకరాచారి ఇన్ రవీందర్ బి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం



**చురకలు విలేఖరి వీణవంక డిసెంబర్ 03 :** తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష కరీంనగర్ జిల్లా వారి ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని వీణవంక భవిత కేంద్రంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఈఓ ఎస్. శోభారాణి మాట్లాడుతూ.. సమగ్ర శిక్ష ద్వారా దివ్యాంగ పిల్లలకు ట్రాన్స్పోర్ట్ అలోవెన్స్ ఎస్కార్ట్, ఫిజియోథెరపీ,భవిత కేంద్రంలో విద్యార్థులు సౌకర్యాలు సద్వినియోగం చేసుకొని వృద్ధిలోకి రావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం అశోక్ రెడ్డి,ఐ.ఈ.ఆర్పిలు ముత్యాల రాజ్ కుమార్,సిహెచ్ శ్రీనివాస రాజు,శ్రీనివాసరెడ్డి,సిహెచ్ సంతోష్ రాణి పాల్గొన్నారు.

# నామినేషన్ వేసిన గేల్లు మల్లయ్య యాదవ్



**చురకలు విలేఖరి వీణవంక డిసెంబర్ 03 :** వీణవంక మండల పరిధిలోని 26 గ్రామపంచాయతీలో బుధవారం సర్పంచ్ నామినేషన్ల ప్రారంభం కాగా హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా గెల్లు మల్లయ్య యాదవ్ నామినేషన్ రిటర్నింగ్ అధికారికి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానన్నారు.గతంలో మాదిరిగానే ఉత్తమ గ్రామపంచాయతీగా పనిచేయడమే లక్ష్యమన్నారు.వీరి వెంట నల్ల తిరుపతి రెడ్డి,సంపత్ రెడ్డి, పలువురు ఉన్నారు.

# మంత్రి శ్రీధర్‌బాబుతోనే నియోజకవర్గ అభివృద్ధి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 3 :** రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తోనే మంథని నియోజకవర్గ అభివృద్ధి చెందుతుందని కమాన్ పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రెబల్ రాజు అన్నారు. ఈ మేరకు జూలపల్లి లో బుధవారం వారు మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ హయాంలో మంథని నియోజక వర్గం కొంటుపడిందని ప్రస్తుతం కాంగ్రెస్ హయాంలో అభివృద్ధి బాటలో నడుస్తుందని అన్నారు. కమాన్ పూర్ మండలంలోని సర్పంచులు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకుంటామని చేసిన అభివృద్ధి పనులే గెలిపిస్తాయని అన్నారు. జూలపల్లి కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న జంగిలి లక్ష్మీ కుమార్ ను ప్రజలు ఆదరిస్తున్నారని వారు పేర్కొన్నారు. మంత్రి శ్రీధర్ బాబు సురవతో గ్రామంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని వారన్నారు. జూలపల్లి లో పేరుకుపోయిన ప్రధాన సమస్యలను తీరుస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీటీసీ లు ముత్యాల దామోదర్, బొల్లంపల్లి తిరుపతి గౌడ్, శివ శంకరయ్య, బొల్లెపల్లి తిరుపతి, బొల్లంపల్లి సందీప్, బొజ్జ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# వేధింపులకు గురి చేస్తే షీ టీంకు సమాచారం ఇవ్వాలి

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 3 :** మహిళలను ఎవరైనా వేధిస్తే నేరుగా షి టీంకు సమాచారం ఇవ్వాలని షీ టీమ్ ఎస్ఐ లావణ్య అన్నారు.రామగుండం సి.పి ఆదేశాల మేరకు, జూలపల్లి, పెద్దాపూర్ లోని టీజీఎంఎస్ తెలంగాణ ఆదర్శ హై స్కూల్ మరియు కళాశాల విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం ఇంచార్జి ఎస్సై ఏమైంది లావణ్య మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్,ఎవరైనా చెడు గా మాట్లాడిన, ప్రవర్తించిన తల్లిదండ్రులకు చెప్పాలని, మరియు వాటి నుంచి ఎలా




బయటపడటం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని, సోషల్ మీడియా ప్రభావం వలన జరిగే ఇన్సిడెన్స్ గురించి, తల్లి దండ్రులు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలిపారు. ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు మౌనిక, సురేష్, స్నేహలత మరియు ప్రిన్సిపాల్ సరిత మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# యేసుక్రీస్తు జన్మ పవిత్రమైనది

### -టీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకరి కుమార్

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (మంథని) డిసెంబర్ 3 :** యేసుక్రీస్తు జన్మ అత్యంత పవిత్రమైనదని తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకరికుమార్ అన్నారు. బుధవారం మంథని మండలం సిరిపురం గ్రామ సెనగోగు ప్రార్థన మందిరంలో మంథని మండల యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్



(ఎంఎంయూపీఎఫ్) ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ సంతోషం అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి సహ పంక్తి భోజనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంథని డివిజన్ పాస్టర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కాంపెల్లి దాస్,జాన్ పాల్, ఎంఎంయుపిఎఫ్ అధ్యక్షులు కలువల సామెల్,ప్రధాన కార్యదర్శి సుందిళ్ల అబ్రహం, ఉపాధ్యక్షులు ఆరుమల్ల ఎలీషా, సహాయ కార్యదర్శి అక్కపాక జోసెఫ్,కోశాధికారి మంథని మార్కు,కార్యనిర్వాహక సభ్యులు దూడ మహేష్,అజ్మీరా దయరాజు,నిట్టూరి సత్మీర్తి,బడికెల సాత్విక్, కన్నూరి కృపావరం,వడ్ల డేవిడ్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# అయ్యప్పనామ స్మరణతో మార్మోగిన నాగేంద్రుని ఆలయం

### -నాగేంద్ర స్వామి ఆలయంలో భక్తుల్ని కట్టిపడేసిన దివ్య పడిపూజ
### -పెద్ద ఎత్తున హాజరైన అయ్యప్పస్వాములు, భక్తులు

**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజురాబాద్)**

హుజురాబాద్ పట్టణ శివారులోని శ్రీ నాగేంద్రస్వామి ఆలయం బుధవారం అయ్యప్ప నామస్మరణతో ప్రతిధ్వనించింది. అయ్యప్ప దీక్షాధారులు ఆలయంలో దివ్యపడిపూజ కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ పడిపూజకు పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. స్థానిక భక్తుడు పోరెడ్డి రవీందర్ రెడ్డి 18వ ఏడాది దీక్ష తీసుకున్న సందర్భం గా పడిపూజను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.మోతే తిరుపతి, కే వెంకట్రావు,కన్నన్ దురైరాజ్ గురు స్వాముల ఆధ్వర్యంలో పేద పండితులు పందిళ్ళ భాస్కర్ శర్మ,ఎలబాక కృష్ణ శర్మ వేదమంత్ర పఠనం, మంత్రోచ్ఛా రణల మధ్య సాగిన పూజ కార్యక్రమం లో సుమారు 300 మంది స్వాములు, 200 మంది భక్తులు పాల్గొన్నారు. పూజ కార్యక్రమంతో పాటు అయ్యప్ప భజన కార్యక్రమాన్ని భక్తులు నిర్వహించారు. భక్తి పారవశ్యంతో పాడిన కీర్తనలు, భజనలు,నృత్యాలు భక్తులను కట్టిపడేశాయి. సాక్షాతూ.. అయ్యప్పస్వామి దిగివచ్చాడా? అన్నట్లుగా కార్యక్రమం నిర్వహించారు. పడిపూజ సందర్భంగా చేసిన



అలంకరణలు భక్తులను కట్టిపడేశాయి. జమ్మికుంటకు చెందిన గురుస్వామి జయేందర్ ఆధ్వర్యంలో దీక్షాదారులు హాజరయ్యారు. మహిళలు, పిల్లలు కూడా పడిపూజను చూసేందుకు వచ్చారు. ప్రముఖ గాయకులు వడ్లకొండ అనిల్ కుమార్, హుజురాబాద్ శివరామకృష్ణ, కొత్తపల్లి రామానంద భజన మండలి ఆధ్వర్యంలో భజన నిర్వహించారు.

# రాజారాంపల్లి నాల్గవ వార్డులో మొదటి నామినేషన్

**చురకలు విలేకరి ఎండపల్లి డిసెంబర్ 03 :**

ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామం లోని 4 వ వార్డు సభ్యురాలిగా నాగసముద్రాల పద్మ శ్రీనివాస్ బుధవారం మొదటి నామినేషన్



వేశారు.సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో అనగారిన విశ్వబ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన తనను గెలిపించాలని నాగసముద్రాల పద్మ శ్రీనివాస్ ఓటరు దేవుళ్ళను వేడుకొంటున్నారు.

# బేతిగల్ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన హరి చందన



**చురకలు విలేఖరి వీణవంక డిసెంబర్ 03 :** వీణవంక మండల పరిధిలోని బేతిగల్ సర్పంచ్ అభ్యర్థిగా వల్బపూర్ క్లస్టర్‌లో నామినేషన్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి హరిచందన అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధికి పాటుపడతానన్నారు. గ్రామాల అభివృద్ధి చెందాలంటే యువత ముందుకు రావాలని కోరారు.

# నామినేషన్ కేంద్రాలను సందర్శించిన ఎలక్షన్ అబ్జర్వర్

### -సర్పంచిగా 25 మంది, వార్డ్ మెంబర్‌గా 44 మంది నామినేషన్



**చురకలు విలేఖరి వీణవంక డిసెంబర్ 03 :** వీణవంక మండల పరిధిలోని 26 గ్రామపంచాయతీ గాను ఏడు క్లస్టర్లలో 25 మంది అభ్యర్థులు సర్పంచ్ గా అలాగే వార్డ్ మెంబర్లుగా 44 మంది అభ్యర్థులు నామినేషన్ల వేయడం జరిగిందని అధికారులు పేర్కొన్నారు. అల నామినేషన్లను కేంద్రాలను సందర్శించిన ఎలక్షన్ అబ్జర్వర్ వెంకటేశ్వరు ఎలక్షన్స్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. వీలు వెంట ఎంపీటీవో శ్రీధర్ తదితరులు ఉన్నారు.

# ప్రజల స్థితిగతులపై పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, డిసెంబర్ 3 :** హుజురాబాద్ పట్టణ ప్రజల జీవన స్థితిగతులపై గణాంక శాఖ ఆధ్వర్యంలో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే నిర్వహిస్తున్నట్లు గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. బుధవారం అయన మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య ను కలిసి సర్వే కరపత్రాలు అందించి సర్వే ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా గుర్రం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన పట్టణాల్లో హుజురాబాద్ ఉందని పట్టణాలు, గ్రామాల్లో ఉపాధి స్థితిగతులపై సర్వే చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ భూపాల్ రెడ్డి టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ అశ్విని గాంధీ, తహసిల్దార్ నరేందర్ గారు, ఎంపీఎస్ఓ జ్యోతి మరియు మున్సిపల్ మెప్మా సెక్షన్ సిబ్బంది ఆర్పి చాంద్ మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# నామినేషన్ల స్వీకరణ పకడ్బంధీగా నిర్వహించాలి

## -జిల్లా పంచాయతీ అధికారి రఘువరన్



**చురకలు విలేఖరి,పెగడపల్లి, డిసెంబర్ 03 :** మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేశామని జగిత్యాల జిల్లా పంచాయతి అధికారి రఘువరన్ అన్నారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలో గల 23గ్రామ పంచాయతీలకు సంబంధించిన 23 సర్పంచ్ స్థానాలకు, 216 వార్డు స్థానాలకు డిసెంబర్ 3 బుధవారం నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కాగా పెగడపల్లి మండలంలోని ఆరవెల్లి క్లస్టర్ కేంద్రాన్ని జిల్లా పంచాయతీ అధికారి రఘువరన్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు.పోలింగ్ కేంద్రాలను సందర్శించిన డిపిఓ నామినేషన్ల స్వీకరణ తీరును పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయితి అధికారి మాట్లాడుతూ మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని,నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని అధికారులకు డిపిఓ సూచించారు. నామినేషన్ కేంద్రాలలో అవసరమైన మేర సదుపాయాలు ఉన్నాయా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. మూడవ విడత నామినేషన్లు డిసెంబర్ 3 బుధవారం నుంచి డిసెంబర్ 5 శుక్రవారం వరకు మూడు రోజుల పాటు స్వీకరిస్తారని తెలిపారు. చివరి రోజున ఎక్కువ మంది నామినేషన్లు దాఖలు చేసే అవకాశం ఉన్నందున, అందుకు తగు విధంగా ఏర్పాట్లు చేసుకొని, అధికారులందరు సమన్వయం చేసుకోవాలని సూచించారు.చివరి సమయంలో ఏదైనా పొరపాటు జరిగితే నామినేషన్లు తిరస్కరణకు గురవుతాయని, అందుకని అభ్యర్థులు ముందుగా జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిపిఓ తెలిపారు.ప్రతి నామినేషన్ కేంద్రాల వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని,అభ్యర్థులకు ఏమైనా సందేహాలుంటే హెల్ప్ డెస్క్ ను సంప్రదించాలని సూచించారు.ఉదయం 10.30నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని ఈ డిపిఓ తెలిపారు.ఈ సందర్భనలో పెగడపల్లి తహసిల్దార్ ఆనంద్ కుమార్, ఎంపీడీఓ ప్రేమ్ సాగర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 5లోపు వాక్ఫ్ బోర్డులో నమోదు చేసుకోండి

## -ముజాహిద్ హుస్సేన్



**చురకలు విలేఖరి,హుజురాబాద్, డిసెంబర్, 03 :** ముస్లిం మసీదులు ఈద్గాలు ముస్లిం కబ్రిస్తాన్ లు దర్గాలు ముస్లిం ఆశ ఖానా దీన్ని మదర్సా లు ఇలాంటి సంస్థలు వెంటనే భారతదేశం సుప్రీంకోర్టు విధించిన ఐదవ తేదీ డిసెంబర్ లోపు నమోద చేసుకోవాలని కరీంనగర్ ఉమ్మడి జిల్లాల మస్జిద్ ఈద్గా కబ్రిస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షుల అసోసియేషన్ అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ బుధవారం రోజు సాయంత్రం విలేకరులతో మాట్లాడుతూ భారతదేశంలో ఉన్న ముస్లిం అన్ని రకాల సంస్థలు వెంటనే వాక్ఫ్ బోర్డు లో నమోద చేసుకుంటే చాలా బాగుంటుందని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు ఈ మధ్యకాలం భారతదేశం పార్లమెంట్లో వాక్ఫ్ బోర్డు కు సంబంధించిన బిల్లును పార్లమెంట్ సమావేశంలో ప్రవేశపెట్టి ఆమోదించారు దీనిపై కొన్ని ముస్లిం జమాతులు సంస్థలు సీనియర్ అడ్వకేట్స్ అందరూ కలిసి సుప్రీంకోర్టులో కేసు వేయడం జరిగింది దాని ప్రభావం వలన సుప్రీంకోర్టు ముస్లింలకు సంబంధించిన మసీదులు ఈద్గాలు దీన్ని మదర్సాలు దర్గాలు ముస్లిం కబ్రిస్తాన్లు ఆశికా?నా లాంటి సంస్థలన్నీ ఈనెల డిసెంబర్ ఐదో తేదీ లోపు నమోద చేసుకోవడానికి అవకాశం కల్పించింది మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు ఐదో తేదీ డిసెంబర్ కాకుండా మళ్లీ గడువు ఇవ్వాలని సుప్రీంకోర్టులో ముస్లిం సంస్థలు నాయకులు సీనియర్ అడ్వకేట్స్ జమాతే ఉలేమా ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ బోర్డు కు చెందిన నాయకులు సుప్రీంకోర్టులో కేసు వేయటం జరిగింది సుప్రీంకోర్టు జర్జులు దీనిని సమయం పెంచమని ముస్లిం సంస్థలు వేసిన కేసును కొట్టివేయడం జరిగింది కనుక ఈరోజు మూడవ తేదీ డిసెంబర్ ఉంది కనుక ఇక మనకు మిగిలింది మూడు రోజులే ఉంది కనుక అన్ని గ్రామీణ ప్రాంతాల లో మండలాలలో రెవిన్యూ డివిజన్లో జిల్లాలలో రాష్ట్రాలలో ఉన్న ముస్లిం మసీదులు దర్గాలు ఈద్గాలు దీని మదర్సలు ఆశుఖానా లాంటి సంస్థలకు అధ్యక్షులుగా కొనసాగుతున్న వారందరూ వెంటనే ముందుకు కదిలి వాక్ఫ్ బోర్డు లో వెంటనే నమోదు చేసుకోవాలని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ముస్లిం సంస్థలకు చెందిన నాయకులకు అందర్నీ విజ్ఞప్తి చేశారు ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ముస్లిం సోదరుడు ఉపయోగించుకోవాలని వారందరినీ ఈ సందర్భంగా మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ కోరారు.

## రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపిక



**చురకలు విలేఖరి,ముస్తాబాద్, డిసెంబర్ 03 :** లింగన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 8వ తరగతి చదువుతున్న గూగులోత్ రాఘవ ఇటీవల జరిగిన ఉమ్మడి కరీంనగర్ జోనల్ స్థాయి అండర్ 14 ఇయర్స్ క్రికెట్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి ఎంపిక కావడం జరిగింది. ఈ నెల 5 వ తేదీ నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటాడాని వ్యాయామ ఉపాధ్యాయుడు దాని నరేష్ తెలిపారు. రాష్ట్ర స్థాయి కి ఎంపికైన విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంటి గంగారాం, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## కరాటే పోటీల్లో తుంగూరు వాసి ప్రతిభ




**చురకలు విలేకరి,బీర్‌పూర్,డిసెంబర్ 3 :** ఆంధ్రప్రదేశ్లోని విశాఖపట్నం లోని రాజీవ్ ఇండోర్ స్టేడియంలో నవంబర్ 27,28,29,30 తేదీలలో ఒకినావా మార్షల్ ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో 28 వ జాతీయ స్థాయి కరాటే పోటీలు నిర్వహించారు.21 రాష్ట్రాలకు చెందిన 800 మంది క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీల్లో ఒకినావా మార్షల్ ఆర్ట్ అకాడమీ కి చెందిన జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం తుంగూర్ గ్రామానికి చెందిన గొల్ల పెల్లి శృతి సీనియర్స్ బ్లాక్ బెల్ట్ కుమితే (ఫైట్) విభాగంలో కాంస్య పథకం సాధించిందని జగిత్యాల జిల్లా స్పోర్ట్స్ కరాటే అధ్యక్షులు మర్రిపెల్లి శ్రీనివాస్ తెలిపారు. పథకం సాధించిన క్రీడా కారిణి శృతిని ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ చీఫ్ ఆఫీసియల్ వసంత్ కుమార్, సీనియర్ కరాటే మాస్టర్ మర్రిపెల్లి లింగయ్య, జనంతుల కాంతారావు, తదితరులు అభినందించారు.

# గురు శ్రేష్ఠుడు దత్తాత్రేయుడు

మార్గశిర పౌర్ణమ దత్త జయంతి
జటాధరం పాండురంగం
శూలహస్తం కృపానిధిం
సర్వరోగహరం దేవం
దత్తాత్రేయమహంభజే... అంటూ దత్తుడు ఆరోగ్య ప్రదాతగా పూజించ బడతాడు.

శ్రీ దత్తాత్రేయ స్వామి త్రిమూర్తుల (బ్రహ్మ, విష్ణుమూర్తి, మహేశ్వరుడు) స్వరూపం. గురుతత్వానికి మొదటివాడు అవడంవల్ల ఈయనకు ఆదిగురువనే పేరు ఉంది. తమ పరీక్షలో నెగ్గిన అనసూయ త్రిమూర్తులు తనకు బిడ్డలుగా పుట్టాలని కోరిన విధంగా త్రిమూర్తుల వరం ప్రకారం విష్ణ్వంశతో మార్గశిర శుద్ధ పౌర్ణమి రోజున అత్రి, అనసూయ దంపతులకు దత్తాత్రేయుడు జన్మించాడు. దత్తా అనే పదానికి “సమర్పించిన” అనే అర్థముంది, త్రిమూర్తులు అత్రి మహర్షి మరియు అనసూయ దంపతులకు పుత్రుడి రూపంలో తమను తాము “సమర్పించు కున్నారు” కనుక అతడికి దత్తా అని పేరు వచ్చింది. ఇతడు అత్రి కుమారుడు కాబట్టి తన పేరు “ఆత్రేయ” అయింది.ఆయన ఎందరో మహా పురాణపురుషులకు, దేవతలకు జ్ఞానబోధ, సహాయము చేసిన ఉదాహరణలు వివిధ పురాణాలలో ప్రస్తావించ బడ్డాయి. శ్రీమహావిష్ణువు ఇరవై ఒక్క అవతారాలలో ఆరవది దత్తాత్రేయ అవతారమని శ్రీమద్భాగవతం చెబుతోంది.దత్తాత్రేయుడు శ్రీమన్నారాయణుడి అవతారమని భాగవతం మరియు విష్ణుపురాణం ఘోషిస్తున్నాయి. అత్రి మహర్షి, అనసూయ దంపతుల తనయుడిగా జన్మించాడు దత్తాత్రేయుడు. ఆ దంపతులు ఓంకారాన్ని ధ్యానిస్తూ మహాతపస్సు చేశారు. ఆ సాధనకు మెచ్చి ఓ దివ్య తేజస్సు ప్రత్యక్షమైంది. ఆ కాంతిపుంజంలో త్రిమూర్తులు దర్శనమిచ్చారు. ఆ ముగ్గురు మూర్తుల అంశగా దత్తుడు వారికి జన్మించాడు. అత్రి...అంటే త్రిగుణాతీత స్థితికి చేరుకున్నవాడని అర్థం. అతడి అర్ధాంగి అనసూయ...అసూయ లేనిది. నిజానికి ఇవి పేర్లు కాదు...ఆ ఆలూమగల సుగుణాలు. ఆ సద్గుణ సంపన్నుల బిడ్డగా జన్మించాడు దత్తుడు. దత్తుడిది జ్ఞానావతారం. మహాభారతంలో దత్తాత్రేయుడు అత్రి పుత్రుడిగా కాకుండా అత్రి మహర్షి వంశ వృక్షంగా ప్రస్తావించ బడతాడు . మాఘ కవి రచించిన శిశుపాల వధ కావ్యం కూడా దత్తాత్రేయుని అత్రి పుత్రుడిగా కాకుండా అత్రి వంశవృక్షంగా పేర్కొంటోంది.కార్తవీర్యార్జునుడికీ, పరశు రాముడికీ, యదువంశ మూల పురుషుడు యదువుకూ...ఇలా ఎంతోమందికి జ్ఞానాన్ని బోధించాడు దత్తగురుడు.దత్తజయంతినాడు ఆస్తికులు...జప తపాలతో, పూజలతో గడుపుతారు. పగలంతా ఉపవాసం చేసి, సాయంత్రం భజనలూ సత్సంగాలూ నిర్వహించు కుంటారు. దత్తచరిత్ర, అవధూత గీత తదితర గ్రంథాల్ని పారాయణ చేస్తారు. ‘ఆది గురువు’ అని పురాణ గ్రంథాల, గురుచరిత్ర’ల ప్రకారం, అయిదు దత్తాత్రేయ అవతారాలు ప్రాచుర్యంలో ఉన్నాయి. షిరిడీ సాయిబాబా ని దత్తాత్రేయ అవతారంగా భావిస్తారు. అలాగేశ్రీపాద వల్లభుడు...శ్రీపాద వల్లభ స్వామి దత్తాత్రేయుడి తొలి అవతార మనీ, ఆయన 13వ శతాబ్దం నాటి వాడనీ ప్రతీతి. అప్పలరాజు శర్మ, సుమతి దంపతులకు ఆంధ్రప్రదేశ్‌లోని పిఠాపురంలో జన్మించిన శ్రీపాద వల్లభుడు పదహారేళ్ళ వయసులో కురువ పురానికి చేరి, ఆ ప్రాంతాన్నే తన కార్యక్షేత్రంగా చేసుకున్నారనీ, కృష్ణా తీరంలోనే అవతార సమాప్తి చేశారనీ గురుచరిత్రలు చెబుతున్నాయి. దేశంలోని మూడు గయ క్షేత్రాల్లో పాదగయ పిఠాపురంలో ఉంది. అంతేకాదు, అష్టాదశ శక్తి పీఠాల్లో పురుహూతికా పీఠం కూడా ఇక్కడే ఉంది.

**శ్రీ నరసింహ సరస్వతి...**

దత్తాత్రేయుడి రెండవ అవతారంగా భక్తులు పూజించే శ్రీ నరసింహ సరస్వతి మహారాష్ట్రలోని కరంజ గ్రామంలో జన్మించారు. ఆయన 1378–1459 మధ్య జీవించినట్టు చెబుతారు. ఎనిమిదేళ్ళ వయసులో సన్యాసాశ్రమం స్వీకరించిన నరసింహ సరస్వతి జీవిత గాథనూ, ఆయన మహిమలనూ ఆయన శిష్యుడు శ్రీ సిద్ధ సరస్వతి ‘శ్రీ గురు చరిత్ర’గా రాశారు. దాన్ని గంగాధర సరస్వతి మరాఠీలోకి అనువదించారు. అనేక భాషల్లోకి అనువాదమైన ఈ రచన దత్త భక్తులకు నిత్య పారాయణ గ్రంథం. మహారాష్ట్రలోని గంధర్వపురం (గాణగాపురం)లో నివసించిన నరసింహ సరస్వతి శ్రీశైలం వద్ద కృష్ణా నదిలో అంతర్ధాన మయ్యారట. భీమ–అమరజ నదీ సంగమ స్థలమైన గాణగాపురం దత్త క్షేత్రంగా ప్రసిద్ధి చెందింది.

# న్యాయవాదులకు శుభాకాంక్షలు తెలిపిన అల్ఫోర్స్ విద్యార్థులు



**చురకలు విలేఖరి,కరీంనగర్, డిసెంబర్, 03 :** సమాజాభివృద్ధిలో న్యాయవాదుల యొక్క పాత్ర చాలా ప్రశంసనీయమైనదని మరియు సమాజ శ్రేయస్సు కోరే వారిలో వారు ముందంజలో ఉంటారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డిజాతీయ న్యాయవాదుల దినోత్సవాన్ని పురస్కరించుకొని 6వ తరగతి విద్యార్థులు జిల్లా కోర్టు సందర్శనకు బయలుదేరే ముందు వారితో ముఖాముఖి నిర్వహించి వారితో మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన భారతదేశ మొదటి రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్ జయంతిని పురస్కరించుకొని నేడు మన దేశవ్యాప్తంగా న్యాయమాదుల దినోత్సవాన్ని చాలా గొప్పగా & వేడుకగా నిర్వహించుకుంటారని చెప్పారు. న్యాయవాదుల యొక్క పాత్ర చాలా గొప్ప నైనదని మరియు సమాజ అభివృద్ధిని ఎల్లప్పుడూ ఆకాంక్షిస్తారని గుర్తు చేస్తూ వారు పలు రంగాలలో నిష్ణాతులై ఉంటారని కొనియాడారు. సమస్యలకు పరిష్కారాన్ని చాలా గొప్పగా తెలియజేస్తారని చెప్పారు.న్యాయవాదుల యొక్క పాత్ర చాలా అమూల్యమైనదని మరియు వారి ద్వారా సమాజంలో శాంతిభద్రతలతో పాటు న్యాయం జరుగుతుందని వారు తెలిపారు.వారి యొక్క చొరవతోనే నేడు సమాజంలో సమస్యకు పరిష్కారాలు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ముఖ్యంగా పలు సమస్యలను పరిష్కరిస్తూ వారు గొప్ప పాత్ర పోషిస్తున్నారని గుర్తు చేశారు. న్యాయవాదులు సమాజానికి గొప్పగా న్యాయం చేస్తారని మరియు ప్రజలకు అండగా ఉంటారని చెప్పారు.ప్రధానంగా వారు నిర్వర్తించేటువంటి విధులు సమాజాభివృద్ధికి దీక్సూచిగా ఉంటారని వారు చెప్పారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు పలువురు న్యాయవాదులను కోర్టు ఆవరణలో కలిసి న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# పంచాయతీ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**-రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని**

**-పంచాయతీ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమీషనర్**




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (పెద్దపల్లి) డిసెంబర్ 03 :** పంచాయతీ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ.రాణి కుముదిని అన్నారు.పంచాయతీ ఎన్నికల నిర్వహణ పై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ.రాణి కుముదిని జిల్లా కలెక్టర్ లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, డిసిపి రాం రెడ్డి, ఎన్నికల సాధారణ పరిశీలకులు నరసింహారెడ్డితో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు అందేలా రిటర్నింగ్ అధికారిచర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న గ్రామీణ ప్రాంతాలలో ఎటువంటి ప్రలోభాలు జరగకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలని అన్నారు.నామినేషన్ల గడువు ముగిసిన తర్వాత పోటీ చేసే అభ్యర్థుల గుర్తుల కేటాయింపు,బ్యాలెట్ పేపర్ల పై ముద్రణ నిబంధనల ప్రకారం జరిగేలా చూడాలని అన్నారు.సింగిల్ నామినేషన్ వచ్చిన గ్రామాలు ఉంటే అండర్ టేకింగ్ తీసుకోవాలని,సర్పంచ్ పదవుల వేలం ప్రక్రియ ఎక్కడ జరగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు.ఓటర్ స్లిప్పుల పంపిణీకి షెడ్యూలు తయారు చేయాలని, ఓటు ప్రాముఖ్యత పై అవగాహన కల్పించేందుకు స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. పెద్దపల్లి ఎన్నికల సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాలలో అవసరమైన వసతులు ఉన్నాయని, నామినేషన్లు ప్రక్రియ సజావుగా జరుగుతుందని నిబంధనల ప్రకారం స్క్రూటిని ప్రక్రియ కొనసాగుతుందని అన్నారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి పెద్దపెల్లి జిల్లాలో మొదటి రెండు విడుదలలో ఎక్కడ కూడా సింగిల్ నామినేషన్ మాత్రమే దాఖలైన స్థానాలు లేవని కలెక్టర్ తెలిపారు. బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాలు అవసరమైన మీద అందుబాటులో ఉన్నాయని తెలిపారు. డిసెంబర్ 6న పోలింగ్ సిబ్బంది శిక్షణ, పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తున్నామని అన్నారు.లిరామగుండం నుంచి పాల్గొన్న పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ జా మాట్లాడుతూ, క్రిటికల్ పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం జరిగిందని అన్నారు. జిల్లాలో 4 అంతర్ జిల్లాల చెక్ పోస్ట్ ఏర్పాటు చేశామని అన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామని అన్నారు.ఈ సమావేశంలో జెడ్పీ సిఈఓ నరేందర్, జిల్లా నోడల్ అధికారులు,ఎన్నికల విభాగం, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకులు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ డిసెంబర్ 3 :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని బేగ్లూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం నాడు కాటారం మండలంలోని ధన్వాడ గ్రామంలో రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు స్వగృహంలో సీనియర్ నాయకులు కట్క%శీ% అశోక్ సమక్షంలో బిఆర్ఎస్ కార్యకర్తలు శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు కాంగ్రెస్ కండువా వేసి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిచారు. ఈ కార్యక్రమంలో పార్టీలో చేరినవారు కొయ్యల రాము,కొయ్యల లక్ష్మణ్, కొయ్యల దాసు, కొయ్యల రమేష్, కొయ్యల సంతు, కొయ్యల సుమన్ వారి వెంట కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ముల్కల పోచమల్లు, మాజీ సర్పంచ్ రాజయ్య, మాజీ సర్పంచ్ కొయ్యల పోచయ్య , మాజీ ఎంపీటీసీ కొయ్యల శంకరయ్య , మండల అధికార ప్రతినిధి బుర్రి శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# ఏం ప్రణవ్.. బాగా చేస్తున్నావా?



**-స్థానిక ఎన్నికల్లో బలంగా పనిచేయాలి**

**-హుస్నాబాద్‌లో కాంగ్రెస్ నేత ప్రణవ్‌ను పలకరించిన సీఎం**

**(కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి హుజురాబాద్)**

హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి,కాంగ్రెస్ నేత వొడితల ప్రణవ్ ను సీఎం ఏ రేవంత్ రెడ్డి ఆప్యాయంగా పలకరించారు.బుధవారం సీఎం రేవంత్ రెడ్డి హుస్నాబాద్ బహిరంగ సభలో పాల్గొన్న విషయం తెలిసిందే.హుజురాబాద్ నుండి ముఖ్య కాంగ్రెస్ నేతలు ప్రణవ్ ఆధ్వర్యంలో హుస్నాబాద్ కు తరలి వెళ్లారు. సీఎం వేదిక నుండి దిగివస్తూ ప్రణవ్ భుజం మీద చేయి వేశారు."ఏం ప్రణవ్ బాగా చేస్తున్నావా..? హుజురాబాద్ నియోజకవర్గం లో ఎలా ఉంది? పార్టీని బలంగా ముందుకు తీసుకువెళ్లాలి.. స్థానిక ఎన్నికల్లో గట్టిగా పని చేయాలి.. మెజారిటీ స్థానాలు గెలవాలి.. పార్టీ నీకు అండగా ఉంటుంది.. నీకు మంచి భవిష్యత్తు ఉంటుంది"అని రేవంత్ రెడ్డి ప్రణవ్ తో అన్నారు. ఏ సమస్య ఉన్న మంత్రులు పొన్నం శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్ళు.. వాళ్లు సహకరిస్తారు..బాగా పని చేయి.." అని రేవంత్ రెడ్డి సూచించినట్లు తెలుస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా కాంగ్రెస్ నేత ప్రణవ్ ను పలకరించడంతో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో హర్షం వ్యక్తం అయింది. అంతకు ముందు బహిరంగ సభకు వచ్చిన మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిల్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు, పూర్వ కరీంనగర్ జిల్లా ఎమ్మెల్యేలను ముఖ్య నేతలను ప్రణవ్ పలకరించారు.

## అభ్యంతరాల పరిష్కారం తర్వాతే

# బైపాస్ రోడ్డు భూ సేకరణ



**- కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-బైపాస్ రోడ్డు ఎంజాయ్ మెంట్ సర్వేను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (పెద్దపల్లి),డిసెంబర్ 03 :** అభ్యంతరాల పరిష్కారం తర్వాతే బైపాస్ రోడ్డు భూ సేకరణ జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం పెద్దపల్లి మండలంలోని అప్పన్నపేట గ్రామంలో పెద్దపల్లి బైపాస్ రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూసేకరణ నిమిత్తం చేపట్టిన ఎంజాయ్మెంట్ సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణ అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం బైపాస్ రోడ్డు మంజూరు చేసిందని, బైపాస్ రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ నిమిత్తం ఎంజాయ్ మెంట్ సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. రైతుల అభ్యంతరాలను స్వీకరించి వాటిని పరిష్కరించిన తర్వాతే భూ సేకరణ జరుగుతుందని, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, మెరుగైన పరిహారంతో రైతులను ఒప్పించిన తర్వాతే భూ సేకరణ జరుగుతుందని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్ అండ్ బి భావ్ సింగ్, ఇన్చార్జి తహసిల్దార్ విజేందర్, సర్వేయర్ లు , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.